# GOVERNMENT DEGREE COLLEGE, SHANTHINAGAR

**Jogulamba Gadwal Dist., Telangana State.**

# Mana Uru Mana Charitra

**MY VILLAGE: TIMMAJIPALLI** **MANDAL: WADDEPALLY**
**DISTRICT: JOGULAMBA GADWAL**

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**
**TO**
**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**
&
COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

## SUBMITTED BY:

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1 | K.OMKUMAR | 20033089129527 | B.A |

SUPERVISOR :

**P. Jiva Jayaraja Guru** :

(College Coordinator)

**Principal**
PRINCIPAL
GOVT. DEGREE COLLEGE,
SANTHINAGAR-509126
JOGULAMBA GADWAL (Dist.)

= ॐ = మన ఊరు – మన చరిత్ర. = ॐ =

Government Degree college

shanthingar

Name : k. Om kumar.

Group : B.A (HEP) T/m

Villege : Thimmajipally

College : Govt. Degree College STNR.

Dist : Jogulamba Godwal Dist.

# గ్రామ చరిత్రల నిర్మాణానికి ప్రశ్నావళి

## I. భౌగోళిక నైసర్గిక స్వరూపం.

1. **జలవనరులు** := మా ఊరు ఆమ్మాజిపల్లె గ్రామం. వడ్డేపల్లి మండలం. జోగులాంబ గద్వాల్ జిల్లా. ఊరిలోని జల వనరులు.

వాగులు :- ఆమ్మాజి పల్లె గ్రామంలో 100 రోజుల పథకం క్రిందా 2014 లో కొన్ని వాగులను తీయుట జరిగింది. వాటిని మా ఊరి చెరువుకు కలుపగా వర్షపు నీటిని చెరువులలో నిల్వచేయగా భూగర్భ జలాలు పెరిగాయి.

ఏర్లు := మా ఊరి దగ్గరలో ఏటువంటి ఏరూ లేకున్నా మా చుట్టూ ప్రక్కల గ్రామాల దగ్గర ఉన్న తుంగభద్ర ఏరు. నుండి మేము త్రాగునీటిని పొందుతున్నాము. అయితే ఇప్పుడు వాటి ద్వారా మిషన్ భగీరథ ద్వారా ఇంటి దగ్గరే నీటిని పొందుతున్నారు.

కాలువలు := మా ఊరి చివరన సుంకేసుల డ్యామ్‌నకు వెళ్ళు ఒక కాలువ కలదు. ఇది చాలా ఏళ్ళక్రితా ముందు నిర్మించగా ఆ కాలువ ద్వారా కొంతమంది రైతులు లబ్ధి పొందుతున్నారు.

చెరువులు := మా ఆమ్మాజిపల్లె గ్రామానికి ఒక పురాతన చెరువు కలదు ఇది ఈ ఊరి పెద్దలు రాజుల సహాయంతో త్రవ్వించారు ఈ చెరువు చుట్టు ప్రక్కల పొలాలకు నీటి సదుపాయాలు కలుగజేస్తుంది.

కుంటలు := మా ఊరిలో 2,3 కుంటలు కలవు ఇవి మా ఊరి కాలువ దగ్గర కలవు వీటి ద్వారా చేపలు పట్టడం, పంట పొలాలకు మందు పిచికారికి కావలసిన నీటిని అందిస్తున్నాయి.

బావులు :- అమ్మాజిపల్లె గ్రామంలో గత కొన్ని తరాల నుంచి బావులను ఉపయోగిస్తున్నారు మా ఊరిలో మొత్తం 20-25 బావులు కలవు. అయితే వాటి ద్వారా కొందరు ఇంకా నీటిని పొందుతున్నారు. మరికొన్ని బావులు ఎండిపోయాయి.

బోర్ బావులు :- అమ్మాజిపల్లె గ్రామంలో 40-50 బోర్ బావులు కలవు అయితే మా ఊరి చెరువులు నీటి గుంటల ద్వారా నిండిన భూగర్భజలం నీటిని తోడుతూ ప్రస్తుత కాలంలో రబీ, జైయాస్, ఖరీఫ్ మాసాలలో పంటలు పండిస్తున్నారు.

2. వనరులు :- అమ్మాజిపల్లె గ్రామంలో వనరుల యొక్క చరిత్ర ఉపయోగాలు.

కొండలు :- మా ఊరిలో కొండలు లాంటివి ఏమి లేవు బంజర భూములు కలవు.

గుట్టలు :- అమ్మాజిపల్లె గ్రామంలో చిన్న గుట్ట కలదు దానిపై ఆంజనేయ స్వామి వెలసినట్లు పెద్దల అభిప్రాయం కావున దానికి బండమిట్ట ఆంజనేయుడు అని పేరు పెట్టారు.

బంజర భూములు :- అమ్మాజిపల్లె గ్రామంలో 10-15 ఎకరాల బంజర భూములు కలవు. వాటి ద్వారా పాడి పశువులు, గొర్రెలు, మేకలు మొదలగు జీవులు ఎన్ని ఆహార కొరత లేకుండా ఉన్నందునా పాడి పశువులు ఎక్కువగానే ఉన్నాయి.

అడవులు :- అమ్మాజిపల్లె గ్రామంలో అడవులు లేవు కావునా ఈ ప్రాంతంలో మొత్తం బంజరభూములు, పంటపొలాలు కలవు. ఒకప్పుడు ఉండేవి అని పెద్దల అభిప్రాయం.

వ్యవసాయ అనుకూలమైన భూమి :- మా ఊరి వ్యవసాయ భూములు 3000-4000 ఎ. వ్యవసాయ భూములు కలవు. ఎర్ర రేగడి, ఎర్రనేల ఇసుక నేల లాంటి భూములు కలవు. వ్యవసాయానికి అనుకూలమైన భూములు మా ప్రదేశాలలో కలవు.

గ్రామ ఉమ్మడి భూములు :- మా గ్రామంలో ఉమ్మడి భూములు చాలా పూర్వకంగా వచ్చిన అన్నదమ్ముల భూములు వ్యవసాయాన్ని అలాగే కొనసాగిస్తూ గ్రామం తరఫున (Temple) దేవుడికి వారికి ఉమ్మడిగా కలిసి వారికి కొంత భూములు కూడా ఇవ్వడం జరిగింది.

నివాస ప్రాంతాలు :- అమ్మాజీపల్లి నివాస ప్రాంతం కృష్ణ - తుంగభద్ర నది మధ్యన గల ప్రదేశం నడిగడ్డ గద్వాల కు దక్షిణల మా ఊరి నివాస ప్రాంతాలు కలవు ఇక్కడ ఎర్ర మట్టి - నల్లరేగడి కలిసిన ప్రాంతాలలో నివాసం ఉంటున్నారు. వంశపారం పర్యంగా అమ్మాజీపల్లె గ్రామంలో ప్రజలు నివాసం ఉంటున్నారు.

II. <u>చారిత్రక అంశాలు</u>

I. మా అమ్మాజీపల్లె గ్రామం గత కొన్ని తరాల క్రింద నుండే ఏర్పడింది. మా ఊరిలో అమ్మప్ప ఆంజనేయస్వామి వెలసినందున మా ఊరికి అమ్మాజీపల్లె అని పెట్టారు. మా ఊరు కాలానుగుణంగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. మట్టి ఇళ్ళ నుండి బలమైన సిమెంట్ గోడలతో నిర్మిస్తున్నారు. అలాగే విద్యుదీకరణ జరగడం. రోడ్ల నిర్మాణం జరిగాయి. ప్రస్తుతం మా గ్రామం సుస్థిరాభివృద్ధితో ముందుకు సాగుతుంది.

II. అమ్మాజీపల్లె అనే గ్రామానికి ఆ పేరు రావడానికి గల ముఖ్యకారణం పూర్వం నియమనిష్ఠాపరాలతో ఏర్పడి వెలసిన ఆంజనేయ స్వామి అమ్మప్ప కావున అమ్మాజీపల్లె అని పేరు పెట్టారు.

III. మా గ్రామంలో ఆంజనేయ స్వామి Temple కలదు. దాని
కి గల చరిత్ర ఏమిటంటే ఆంజనేయ స్వామి ఇక్కడ పడమర వైపు తిరిగి
వెలిసాడు అని నమ్ముతారు. కోరిన భక్తుల కోరికలు తీరుస్తాడు
అని కొలుస్తారు. ఈ ఊరి ప్రజలు మా ఊరి Temple
చారిత్రాత్మకమైనది దాన్ని పునరుద్ధరణ చేస్తూ ఉండాలి అంటారు.
వర్షాలు కురవకపోతే కృష్ణ నది నుండి నీటిని తెచ్చి అభిషేకం చేస్తారు.

IV. మా అమ్మాజీపల్లెలో శిల శాసనాలు లేవు.

V. పాత బిల్డింగ్లు. పాత నిర్మాణాలు ఏమి లేవు మా ఊరి Temple
మాత్రమే పూర్వం కట్టబడినది.

VI. అమ్మాజీపల్లె ప్రజలు జీవన విధానం ఇప్పటికి అందరూ
ఐకమత్యంతో ఉండేవారు. కుల-మత భేదాలు లేకుండా జీవించే
-వారు. వ్యవసాయము ప్రధాన లక్షణంగా ఉండేది. ఎవరి వృత్తులు
వారు చేసుకునేవారు ఒకరికి ఒకరు సహాయం చేసుకునేవారు.

VII. సామాజిక వర్గాల సహజీవనం బాగానే ఉండేది భేదాభిప్రాయాలతో
చూసేవారు కాదు.

## III ఆర్థిక అంశాలు

I. మా అమ్మాజీపల్లె గ్రామ ప్రజలు వరి - ఆముదం - కంది - కొర్ర - జొన్న
సజ్జ - గోధుమ వంటి పంటలు ఎక్కువగా పండించేవారు.
ప్రస్తుతం వీటి సాగు బాగా తగ్గిపోవడంతో రైతన్నలను బట్టి
కాలానుగుణంగా పంటలు కూరగాయలు లాభదాయ సమయాలలో లాభదాయ
మైనటువంటి అధిక దిగుబడులు పండిస్తున్నారు. ఇలా అన్ని రకాల
పంటలు పండిస్తున్నారు.

II. అప్పట్లో ఈ పల్లె గ్రామంలో చాలా మంది కులవృత్తుల వారు ఉండేవారు అప్పుడు సాలెవాడు బట్టలు నేయడం, వడ్రంగి - నాగళ్లు, కాడిమల్లు తయారీ. కుమ్మరివాడు కుండల తయారీ, ఇలాంటి కులవృత్తులు ఉండేవి కాని మంగలివాడు - కటింగ్ చేసేవాడు ఇప్పుడు చాలా వరకు కులవృత్తులు మానేసారు కొంతమంది మాత్రమే కులవృత్తులు చేస్తున్నారు.

III. విద్యుత్ సౌకర్యం లేని కాలంలో వ్యవసాయాన్ని నీటిని తోడుటకు ఇతర అన్ని పనులకు పశువులనే ఉపయోగించేవారు. అయితే రైతులకు ప్రధానముగా పశువులు ఉండేవి ఇప్పటి కాలం అన్ని యంత్రాలు రావడంతో పశువులతో వ్యవసాయం చేయుట తగ్గిపోయాయి.

IV. పాడి పంటలు పండించేవారు. గొర్రెల పెంపకం మొత్తం అడవిలో జీవనం సాగించేవారు. బర్రెల పెంపకం - షెడ్ వేసి పాలకేంద్రం లాంటి వటి ద్వారా రైతులు అభివృద్ధి చెందుతున్నారు. ఆవుల పెంపకం - ప్రతి ఇంటికి ఒక ఆవు అప్పట్లో ఉండేది ఆవు పాలు ఎంతో స్వచ్ఛమైనవి. కోళ్ల పెంపకం - కోళ్లఫారం ల వ్యాపారాలు వీటి ద్వారా భాగా ఆదాయం వస్తున్నాయి అప్పట్లో ఇంటి దగ్గర పెంచుకునేవి ఇప్పుడు షెడ్ ల వేసి వ్యాపారాలుగా మొదలుపెట్టారు.

V. పాఠశాలకు విద్యుత్ సౌకర్యం 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సౌకర్యం ఇచ్చింది. అప్పట్లో సరిగ్గా ఉండేది కాదు.

VI. పాఠశాల విద్యుత్ సౌకర్యం వచ్చిన తొలినాళ్ల వెనుకబడిన వర్గాలు ఎలాంటి సదుపాయాలు కలిగి ఉండేవి కావు అయితే అప్పుడు విద్యుత్ సౌకర్యం కూడా సరిగ్గా ఉండేది కాదు. దానికి నిదర్శనం డా: బి.ఆర్ అంబేద్కర్. కాని ప్రస్తుత కాలం అన్ని అభివృద్ధి చెందాయి. ప్రభుత్వం ఉచిత పాఠశాలలు ఉచిత బుక్కులు కూడా ఇస్తున్నారు.

VII. వీధి దీపాలు ఉన్నాయి. ఇప్పుడు ఇంట్లో కూడా ఉండేవి కొన్ని దీపాల జీవనం సాగించేవారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ద్వారా వివిధ విద్యుత్ స్తంభాలు, దీపాలు అలాగే రోడ్లు నిర్మాణాలు కూడా చేపట్టారు.

VIII. తోటలు ఆమ్మాజీపల్లె గ్రామంలో అభివృద్ధి చెందుతూ రకరకాల తోటలు కూడా పండిస్తున్నారు. మామిడి - నిమ్మ - ఉసిరి తోటలు పెడుతున్నారు ఇంకా రకరకాల తోటలు పెట్టాలని ఆలోచిస్తున్నారు. వ్యాపారాలు ప్రతి పంటలో అంతా ఇతర వస్తువుల పెంపకం అమ్మకాలలో కూడా వ్యాపారాలు మొదలయ్యాయి. పండించిన పంటలు మార్కెట్టుకు పంపించి తింగలవవి స్వంత ఊరిలోనే మార్కెట్ పెట్టి అమ్ముతున్నారు. దీని ద్వారా ఇతర వేరే ఊర్లకి వెళ్ళి కొనుక్కోవలసిన అవసరం ఉండదు.

IX. ఆమ్మాజీపల్లె గ్రామంలో అందరు జరుపుకునే విధంగానే పండుగలు జరుపుకుంటారు. కాని మా ఊరిలో భజన పాటం అనగా శ్రీ కృష్ణ దామోదరుని ఉత్సవాలు అనే మా ఊరిలో మాత్రమే జరుపుకునే ఒకే ఒక పండుగ దీనికి కబడ్డీ పోటీలు - నృత్యాలు - భజన పాటలు - నాట్యం - Dance పోటీలు మొదలగు వినోదాలు పెడతారు. అలాగే 3 సం॥ ఒక సారి మా ఊరి మాతమ్మ, మారెమ్మ దేవర నిర్వహిస్తారు. దీనికి కూడ ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తారు.

X. మా ఆమ్మాజీపల్లె గ్రామంలో గ్రామ చరిత్ర తెలిసిన పెద్ద వృద్ధులు అందరు కాలమయ్యారు ఒకరు మాత్రమే మా ఊరి చరిత్ర తెలిసిన పెద్దమనిషి ఉన్నారు ఏదైన సమస్య వచ్చిన అతని సలహాను గ్రామ ప్రజలు తీసుకుంటారు.

XI. మా ఆమ్మాజీపల్లె గ్రామంలో అప్పటికి ఇప్పటికి పోల్చుకుంటే చాలా అభివృద్ధి చెందింది. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పాడుపడిన ప్రదేశం, చెత్త చెదారం వంటి స్థలాలు సుభ్రం చేసి సర్వరోగ నివారణలుగా మా ఆమ్మాజీపల్లె మారింది.

XII. అప్పుడు జీవన విధానం చాలా కష్టతరంగా ఉండేది ఏదైనా కరెంట్ ఉండేది కాదు. అలాగే గ్యాస్ ఉండేదికాదు. ఎక్కడికైనా వెళ్ళాల అంటే కాలినడకన వెళ్ళేవారు. నీటి సౌకర్యం సరిగ్గా ఉండేది కాదు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పథకాల ద్వారా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి కొళాయి కలదు. అలాగే H.P గ్యాస్ కలదు. ఇలాంటి సమస్యలు అప్పుడు చాలా ఎదుర్కొన్నారు.

XIII. ఆమ్మాజీపల్లె గ్రామంలో వివిధ కుల వృత్తుల వారు ఉన్నారు - చాకలి - బట్టలు ఉతకడం , కుమ్మరి - కుండలు తయారుచేయడం . వడ్రంగి - కొడవళ్ళు, నాగళ్ళు తయారీ. మంగలి - కటింగ్ చేయడం అయినా ఇలాంటి కులభేదాలు లేకుండా అన్ని కులవృత్తుల వారు సోదరభావంతో సమన్వయంతో కూడా కలిసిమెలిసి జీవించేవారు.

IV. <u>సామాజిక అంశాలు</u>

I. మా ఆమ్మాజీపల్లె గ్రామంలో వివిధ కులాలు, మతాల వారు ఉన్నారు. పూర్వం నుండి ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ కులమత భేదాలు అనే తేడా లేకుండా సోదరభావంతో కలిసి మెలిసి జీవిస్తున్నారు.

II. వివిధ సామాజిక వర్గాల మధ్య వారి పట్ల కూడా ఎలాంటి విభేదాలు లేకుండా ఇష్టముతో వారికి సహకరింపులు జరిపేవారు.

## V. సాంస్కృతిక అంశాలు

I. అమ్మాజిపల్లె గ్రామంలో మొదట పండగలకు క్రీడాలు, పోటీలు కూడా నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు ఊరి పెద్దలచే జరిపేవారు ప్రతి 3 సం.. లకు ఒక సారి మా ఊరిలో మారెమ్మ - మారెమ్మ జాతర జరగనున్నది దీనిని చూడటానికి బంధుమిత్రులు తండోపతండాలుగా వస్తారు. మా ఊరి వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉండును పచ్చని చెట్ల మధ్య చిన్న పల్లెటూరు గ్రామం మా అమ్మాజిపల్లె గ్రామం.

II. మా గ్రామం ఉగాదితో పాటుగా కాకుండా ప్రత్యేకంగా ఒక పండగా జరుపుకుంటాం అది శ్రీ కార్తీక దామోదరుని ఉత్సవాలు. ఈ పండుగల సమయంలో మేము క్రీడా - భజన - Dance పోటీలు నిర్వహిస్తారు. ఎంతో ఆకర్షణీయంగా కనిపించును.

III. అమ్మాజిపల్లె గ్రామంలో కవి - పండితులు లేకపోయినా వారిని తమ - కింది వారిమధ్యన వేళ్ళ పెద్దమనుషులు ఉన్నారు. వారు జాతకాలు - శుభకార్యాలకు ముహూర్తాలు కూడా నిర్వహిస్తారు. తమ గ్రంథాల రచనలు, తాళపత్రాలు అలాంటివి మా ఊరిలో లేవు.

IV. మా అమ్మాజిపల్లెలో అక్షరాస్యత శాతం 60% ఉన్నది. ఇప్పుడు అక్షరాస్యత ఏమి అని ఊరు ఇప్పుడు ప్రతి యువకుడు, ప్ర అక్షరాభ్యాసం చేసి ఉన్నారు. చేస్తున్నారు.
మా గ్రామంలో నిరుద్యోగ శాతం అధికంగా ఉన్నది 80%. ఎంతో చదువులు చదివిన అర్హత స్థాయిలో కారణంగాన లేదా ఉద్యోగాలు లేకపోవుట కారణం చేత మా ఊరిలో నిరుద్యోగులు అధికంగా ఉన్నారు. అక్షరాస్యులు ఉండి నిరుద్యోగులుగా మిగిలిపోయిన యువత. యువకులు మా ఊరిలో 60% అధికంగా ఉన్నారు.

# VI. తెలంగాణలో ఉద్యమం - పునర్నిర్మాణం

I. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మా ఊరి పై ఉండి మా ఊరి యువతీ యువకులు నిరుద్యోగులు తెలంగాణ కోసం పోరాటాలు చేసినారు. వాళ్ళ కృషి వల్ల ఈరోజు స్వతంత్ర తెలంగాణ ఏర్పడింది.

II. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి కాలేజీలలో చదివే యువతీ యువకులు మా ఊరి ప్రజలలో చైతన్యం నింపి మన తెలంగాణ ఏ పరిస్థితులలో ఉందో తెలియజేసి తెలంగాణ రావటానికి ఎంతో కృషి చేసారు. ఉద్యోగులు - నిరుద్యోగులు - గ్రామ ప్రజలు ఎంతో కృషి చేసారు.

Jun-26

III. తెలంగాణ ఆవిర్భావం 2014-లో అంతకు ముందుతో పోల్చుకుంటే త్రాగటానికి నీరు దొరకటం కూడా కష్టంగా ఉండేది కరెంట్ సరిగ్గా ఉండేది కాదు రోడ్ల సౌకర్యాలు సరిగ్గా ఉండేవి కావు. మరికి వాడలు - బస్సు సౌకర్యాలు కూడా సరిగ్గా ఉండేవి కావు. తెలంగాణ వచ్చిన తరువాత అనేక పథకాలు వచ్చాయి. వయోవృద్ధుల కి పింఛనేలు, ఇండ్ల నిర్మాణాలు, మిషన్ భగీరథ, స్వచ్ఛభారత్ లాంటి అనేక ప్రక్రియల ద్వారా తెలంగాణ రాష్ట్రం ముందుకుపోతుంది. ప్రజలు స్వేచ్ఛగా కొద్ది మరియు బానిసత్వం పాలు - పేదరికం కూడా తక్కువగా ఉంది. దీనికి గల ముఖ్య కారణం తెలంగాణ రావటం. ఉజ్వల పథకాలు ప్రభుత్వం వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. మన తెలంగాణలో అక్షరాస్యుల సంఖ్య ~~తగ్గించాలని~~ పెంచాలని నిరుద్యోగుల శాతం తగ్గించాలని మన తెలంగాణ ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు తలపెట్టింది పల్లె ప్రగతి వనం. చెట్లను నాటడం. రైతులకు రైతుబంధు మొదలగు ఎన్నో కార్యక్రమాలను మన తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది.